# మంత్రిగారి పసిడి వాక్కులు

వడ్లపట్ల దయానందం

కొంతమంది అమాత్యవర్యులకి మరీ బొత్తిగా ఒక్క చలోక్తినైనా విసరటం చేతగాదని అదేపనిగా వాపోతూవుంటాడు మావాడొకడు. కాలం ఖర్మం కలిసివచ్చి ఈ ప్రజాస్వామిక రాజ్యంలో...భవిష్యత్ లో నాకే అట్టి స్థానంవంటి స్థానం ఏదైనా లభిస్తేనా?...ప్రతి విందులోనూ "ఊహుం వేరుశనగ పప్పురుచి...వీటిల్లో దేనికీ రాదన్న" చలోక్తి తప్పకుండా విసురుతానని ఇప్పటినుంచే కలలుకంటూ ఉంటాడు.

అసలు ఇదేం బ్రహ్మవిద్యేం కాదుగదా... కనీసం ఆ స్థానాన్నో లేక ఏతత్ తుల్యమైన స్థానాన్నో అధిష్ఠించిన తరువాతైనా చలోక్తుల్ని విసరడం నేర్చుకోవచ్చునే!—

"ఢేబార్ కహాఁహై" అన్నార్ట పండిట్ జీ! అబ్బా చూడు ఇంచక్క... పండిట్ జీ అంతటివారే...అంచక్కటి" అంటూ ఎంతగానో మురిసి మైమరచిపోతూంటాడు.




అవును మరి...నిజమే. "మేమూ మానవులమే సుమా" అన్న హెచ్చరిక చేయవలసిన దురవస్థ ఏర్పడుతూండటం వల్లనేనేమో మరీ బొత్తిగా పెద్దలైన వారినుండి విరివిగా చలోక్తులు వెలువడుతూండటం.

"కళాశాలలకి భవనాలెందుకు? శివాజీగురువుకు జీతమెంత?" అబ్బ...నిజంగా ఎంచక్కటి చలోక్తులూ?

"అబ్బే కాదు. అవి సీరియస్ గా అన్న ముక్కలే" అంటే మావాడు ఆశ్చర్యపోతూ ససేమిరా నమ్మలేనంటాడు.

మొన్ననే ఒక అమాత్యవర్యుణి ఉపన్యాసం వినగల మహాద్భాగ్యం లభించింది నాకు కాలేజీ గ్రౌండ్సులో. చీమల బారుల్లా వచ్చిన చిన్న కారులన్నీ వరసగా పార్కైపోయిన తర్వాత పుష్పమాలాలంకృతులైన సదరువారు వేదిక నలంకరించారు. ఇక వారి అమూల్య సందేశంలోని సారాంశం ఏమంటే నవభారత నిర్మాణానికి సామ్యవాద వ్యవస్థాస్థాపనకి విద్యార్థుల గురుతర బాధ్యతలను వివరిస్తూ కాసిని అమూల్య సలహాలు పారేశారు...

విద్యార్థులు ముఖక్షౌరానికి బ్లేడ్లు వాడవద్దనిన్నీ ... అథవా వాడితే ... డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిలా సరిగ్గా పుట్టిన తేదీన ఒకటి కొనుక్కుని...తిరిగి పుట్టిన రోజు వచ్చేవరకూ పొదుపుగా దానితోనే సరిపెట్టుకోమనిన్నీ ఇక సబ్బులు...స్నో పౌడర్లు...బూట్లు...వగైరా విలాసకర వస్తువుల్ని విద్యార్థులు విసర్జించాలనిన్నీ. సిగరెట్లు కాదుకదా. అధమ పక్షం బీడీనైనా ముట్టకూడదనిన్నీ సలహాయించుతూ...ఆ విధంగా చేస్తే రోజుకొక పావలా ఐనా మిగుల్తుందని లెక్కకట్టి చెప్పేసి...అదే 'సేవింగ్సు'లో దాచుకుంటే నవభారత నిర్మాణానికి ఉపకరిస్తుందని సెలవిస్తూ...మరొక గురుతర బాధ్యతను సైతం విద్యార్థుల భుజస్కంధాలమీద పారేశారు. అదేమంటే,

"ప్రభుత్వం విధించే ఏ బాపతు అదనపు పన్నునైనా విసుక్కోకుండా చెల్లించాలని" ఎవరి తలిదండ్రులకు వారు నొచ్చచెప్పాలి. కేవలం ఉద్యోగాలకోసరమే డిగ్రీలనుకునే దురభిప్రాయాన్ని ముందుగానే ఖుర్రలొంచి తుడిచి పారేసుకోవాలి. ప్రతీ ప్రభుత్వోద్యోగులూ తమ తమ జీతాలను పెంచాలనే అధర్మవాంఛను చంపుకోవాలి. అదనపు పన్నులను మట్టుకు దేశ సౌభాగ్యానికని, నిజమెరిగి ఇంచక్క కుదురుగా చెల్లించాలి.

ఇవే సామ్యవాద వ్యవస్థవంటి సమాజ స్థాన స్థాపనకు పునాది రాళ్లు.

ఈ పై ధోరణిలో సాగిపోయిన ఉపన్యాసాన్నంతనీ శ్రద్ధగా విన్నమావాడు ఆఖరికి నవ్వేసి... "బలే ... బలే ... మొదట్నుంచి చివరిదాకా అన్నీ చలోక్తులేనే ..." అంటూ విస్తుపోయాడు.

మాటలు రాని పసిపాపని "ఛీ...ఛీ .." అంటే బోసినోటితో కుప్పలు తెప్పలుగా నవ్వులు చిందిస్తుంది...అదే ఏ మాటలు నేర్చిన పెద్దవాడి నైనా అంటే...పర్యవసానం ఇక ప్రత్యేకించి చెప్పకోవాలా?

ఏ ఎలిమెంటరీ స్కూలుకో వెళ్ళి "అల...వల కల—ఒక రెండు రెండు...రెండు రెళ్ళు నాలుగూ.. మూడు రెళ్ళు..." అని వల్లించే బాలల్ని...శనగ పప్పూ మరమరాలు పంచిపెట్టి దగ్గరకు తీసి చెబితే పై మాటలవంటి మాటలకి...కాస్తయినా రాణింపు ఉండేదేమో?...

కాని—కాస్తో కూస్తో ప్రపంచజ్ఞానాన్నెరిగిన కాలేజీ విద్యార్థులముందు...అమాత్యవర్యులవంటి వారు...ఇటువంటి ఉపన్యాసాలనివ్వటం నిజంగా విచిత్రమైన విషయమే.

ప్రస్తుత భారత దేశపరిపాలకులుగా ఎన్నదగు.. రాష్ట్ర శాసన...లోకసభల సభ్యులు గాని...సదరు ప్రభుత్వాల అమాత్యవర్యులు కాని...దేన్ని ఎంత వరకూ ఆచరణలో పెడుతున్నారన్నది అంత ముఖ్యమైన ప్రశ్న కాకపోతే కాకపోవచ్చు... "వారు చెప్పతగ్గవారు...మనం వినతగ్గవారం అందుకని ఏదో వారు చెబుతూంటారు...మనం వింటూందాం...పెద్ద దీనిలో పోయేదేముంది!" అన్న ఈ తత్వమే చెప్పేవారిలో కూడా జీర్ణించుకుపోయిందేమో అన్న అనుమానం సైతం సామాన్యునికి కలగటం అసమంజసం కాదేమో? పైపన్నీ కేవలం చలోక్తులే ననుకుంటే ఏ బాధా లేదు. కాని 'సీరియస్'గా అన్న విషయాలే నన్నప్పుడు మాత్రం ... ఆలోచించవలసిన అవసరం ఎవరికైనా (ముఖ్యంగా కాలేజీ విద్యార్థికి) ఏర్పడుతుంది.

నిజమే మరి...భర్తా శ్రమం స్వీకరించని విద్యార్థులకు పెద్దగా ... గెడ్డాల ... అడ్డేమిటి? అన్న భావంతో మంత్రివర్యులా మాట వినిపించి ఉంటే హర్షింపతగ్గదే...పై పెచ్చువారి అతి నిశితదృష్టి కూడా అభినందించతగ్గదే.

సోపును విసర్జించమన్నందుకు ... సీకాయ యొక్క శ్రేష్టతని కూడా వివరించి ఉన్నట్లయితే ఇంకెంతో సమంజసంగా ఉండేది.

భారతదేశంలో...భారతీయులచే...భారతీయులకు తయారుచేయబడ్డ బ్లేడ్స్... గోళ్ళు తీసుకొనుట ... పెన్సిల్ ముక్క చెక్కుకొనుట... వంటి సున్నితమైన పనులకి తప్ప...ముఖక్షౌరం వంటి మొరటు పనులకి పనికిరావన్నది వారికి తెలియకపోవడంలో ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదు, వారెప్పుడూ ఫారెన్ వే వాడుతుంటారు కనుక.

కొల్లాయిగుడ్డ కట్టి... గెడ్డాలు పెంచుకుని... గంజాయి పీలుస్తూ (సిగరెట్ బీడీ చుట్టల లెక్కలోకి ఇది రాదు కనుక) సాధ్యమైనంత శ్రమదానం చేస్తూ కాలేజీ విద్యార్థు లందరూ... (ఎలానూ కుర్ర సన్యాసులే కనుక) అపర సన్యాసులుగా రూపొందిన నాడు...వారు ఏర్పరచనున్న 'సామ్యవాద వ్యవస్థను బోలిన సమాజ స్వరూప స్వభావాలు...నిజంగా అనూహ్యమే.

ఒకవైపున పయసు మళ్ళి...అనుభవించవలసిన భోగాలన్నీ అనుభవించేసి...కొల్లాయి గుడ్డతో కృష్ణా రామా అనుకోతగ్గ స్థితిలో...పరిపాలకులైన పాపానికి ఎయిర్ కండిషన్డు ట్రావెలింగ్ లూ కుదుపుల బాధలేని బ్యూక్ కార్ల టూరింగ్ లూ... వేలకొలదీ వేతనాలతో సకల భోగభాగ్యాలు అనుభవించే అమాత్యవర్యులనిగురించే కాని...

నెలకి నూటయాభైయ్యో పన్నెండో అదనపు బేటాలు అందుకుంటూనే...ఏ కాంటీన్ లోనో ఎల్లవేళలా అల్పాహారాలు తీసుకుంటూనో...లేక ఏ చెట్లక్రిందయినా...వేరుశనగపప్పులు తింటూ కులాసా కబుర్ల కాలక్షేపం చేస్తూనో...వోటింగ్ కి బెల్ ఒకటికి రెండుసార్లు కొడితేనే కాని కదలి సభాస్థలికి రాని శాసనసభ్యుల్ని గురించి గాని...మనం ప్రత్యేకంగా విమర్శించుకోవలసిన అవసరం కలగక పోయినా...

ఇదిగో...ఈ సోషలిష్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటీని నిర్మించ నడుములు బిగించాం...అంటూ ఇతరుల గురుతర బాధ్యతలని గురించి అమూల్యమైన సలహాలని పారేసినప్పుడు కాని ... ముఖ్యంగా "విద్యార్థులలో క్రమశిక్షణ బొత్తిగా సన్నగిల్లిపోయింద"ని అతిగా బాధ వెళ్లగ్రక్కినప్పుడు గాని...వారి వాస్తవిక రూపాలని చిత్రించి పరిశీలించవలసిన అవసరం విధిగా కలగక తప్పదు.

(తరువాయి 37-వ పేజీలో)

చాలాసేపు కూర్చున్నాను కాని రాలేదు. "సినిమాకి వెళ్ళిపోయి వుంటారేమో. రేపు వేళ వుండగా అతన్ని తీసుకురమ్మని మా వారితో చెబుతాను. రేపు రా" అంది. నేను వచ్చేశాను.

మర్నాడు ఎలాగో అమ్మని మభ్యపెట్టేసి వెళ్ళాను. హెల్త్ ఇన్స్పెక్టర్ మూర్తిని తీసుకు వచ్చారు. నన్ను కిటికీలోంచి చూడమని చెప్పి ఆమె వెళ్ళి మూర్తితో మాట్లాడింది. నా గురించి చెప్పవద్దని వాగ్దానం తీసుకున్నాను, కాబట్టి చెప్పలేదు.

నా సందేహాలన్నీ పూర్తిగా తీరిపోయాయి. నాన్నగారు చెప్పినవాడూ మూర్తీ ఒకరే. మూర్తే కాబోయే... ఉన్న అనుభవాన్ని అది సంతోషమే గాని, విచారమేగాని రెండింతలు చేసుకునే వయసొకటా—అతన్ని తలంచని నిముషం లేకుండా సాయంత్రాలకోసం ఎదురుచూస్తో గడిపేదాన్ని.

మరికొన్ని వర్తమానాలు గతంలోకి మారాయి. గాబరాగా నాన్నవచ్చి అతను తల్లిదండ్రులతో పెళ్ళి చూపులకు వస్తాడని చెప్పారు.

ఆరోజు ఆనందం ఏమని చెప్పను? చర్మం చిట్లిపోయి రక్తం పొంగిపోతుందేమో అనుకున్నాను. ఎవరితోనన్నా మాట్లాడాలంటే మాటలు రాక ఏమన్నా తిందామంటే గొంతు దిగక పూరికే అటూ ఇటూ తిరిగేశాను.

అలంకరణమీద ఏదో మామూలుగా తప్పితే పే...ద్ద ఆసక్తిలేని నేను కూడా ఒక్కగంట సేపు అలంకరణ చేసుకున్నాను. ముందు రెండు రోజులనించీ జ్వరం అదీవస్తూ వంట్లో బాగులేదు. అముక్కడం,మామూలుగా అన్నీ చక్కాపోయాయి. అమ్మ ఏమేమో టిఫిన్సు చేసింది.

మధ్యాహ్నం నాలుగు గంటలకు వాళ్ళు వచ్చారు. కాఫీ టిఫిన్లు అయ్యాక నన్ను తీసుకుని వెళ్ళారు. నేనువెళ్ళి కూర్చుంటూ, నవ్వుకుంటో మెల్లిగా తలెత్తి అతనిమొగం చూశాను.

ఎవరు? మూర్తి...మూర్తి...మూర్తికాదూ? బొద్దుగా బూట్సు వేసుకున్నాడు కాని—మూర్తి కాదూ? అవును. ఈ వీధంట వెళ్తుంటాడు. హెల్త్ ఇన్స్పెక్టరుగారి స్నేహితబృందంతో ఇతనుకూడా వుండివుంటాడు. నేను మూర్తినే మనసులో పెట్టుకుని ఆమె నడగడంవల్ల, ఆమె మనసులో రియాక్షన్ జరిగి, మూర్తినే వూహించి, మూర్తినే చూపించింది.

కాని మూర్తెక్కడ, ఇతనెక్కడ—నక్కకూ నాగలోకానికీ వున్నంతదూరం! ఆ గోధుమవన్నె ఛాయా, కాటుకపెట్టినట్లున్న సోగకళ్ళూ, ఎగిరెగిరి పడుతూండే, వుంగరాల జుత్తూ ... మూర్తి కాదూ!?

అసలే నీరసంగా ఉన్న నా శరీరానికి మైకం కమ్మినట్లయింది. తల దిమ్మెపోయింది. మొగం తిరిగిపోయింది.

★

---

(34వ పేజీ తరువాయి)

కాంగ్రెసు తీర్మానమూ ... ప్రభుత్వ విధానమూ ... భవిష్యత్ లో భారీయెత్తున వారు సాగించనున్న బ్రహ్మాండమైన ప్రణాళికలూ... 'సోషలిజం'మీద వివిధ నాయకుల నిర్వచనాలూ ప్రతిపక్షీయుల బ్రహ్మాండమైన అభ్యంతరాలూ— అమూల్యమైన సూచనలూ మాట దేవుఁడెరుగు. వారి వారి "రాజకీయ స్వప్రయోజనాలు" ఎదో ఒక మోతాదులో యిమిడి ఉంటాయన్న సహజ సిద్ధాంతాన్నే 'ఔ' ననుకుందాం.

అసలు విషయం,

చెప్పే పెద్దలు చేయవలసింది ఏమిటి? కనీసం నూరింట ఒక పాలైనా ఆచరణయోగ్యం కాని సలహాలను అర్థంలేకుండా ఇచ్చేసినందువల్ల వచ్చే సే లాభం ఏమిటి? అన్నదే. ఏదేమైనా—

బ్లేడ్లతో ముఖక్షౌరం...సోపు, స్నో, పౌడర్, బూట్లూ మొదలైన విలాసకర వస్తువుల నన్నిటినీ విసర్జించేసి...కాలేజీ విద్యార్థులమైన మనం గెడ్డాలు పెంచుకుని, కొల్లాయి గుడ్డతో...యథాశక్తిని శ్రమదానంచేస్తూ ... అపరసన్యాసులమై సదరువర్యులు...భవిష్యత్ లో స్థాపించబోయే(?) —వంటి సమాజ స్థాపనకై వర్తమానంలో ఎదురు చూస్తూకూర్చుందాం. తప్పుతుందా మరి?

★